డ్రైనేజీ లేక అస్తవ్యస్తం

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం గోసంపల్లె గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నది. దీంతో రోడ్లపై గుంతలు ఏర్పడి వాహన దారులు ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్లపై రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో దోమలు వ్యాప్తి చెంది సమీప నివాసాలలో ఉంటున్న వారు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతిరోజూ ప్రజాప్రతినిధులు, అధికారులు ఇదే రోడ్డు గుండా వెళ్తున్న పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైన అధికారుల స్పందించి రోడ్డు వెంబడి డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఖానాపూర్ రూరల్, మార్చి 16

గోసంపల్లె గ్రామంలో డ్రైనేజీలు లేక రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

పగిలిపోయిన పైపులైన్

పెంబి, మార్చి 16 : నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని యాపల్ గూడ గ్రామంలో నాలుగు రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రావడం లేదు. గ్రామ శివారులోని దొత్తివాగులో మిషన్ భగీరథ పైపులైను పగిలిపోయి నీరు లీకేజీ కావడంతో నాలుగు రోజుల నుంచి నీటి సరఫరాను నిలిపివేశారు. వేసవికాలం సమీపించడంతో తాగునీటి కోసం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి దొత్తివాగులో పగిలిపోయిన మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మిషన్ భగీరథ ఏఈ మనోజ్‌ను వివరణ కోరగా సమస్యను పరిష్కరించి తాగునీటిని అందిస్తామని తెలిపారు.

దొత్తివాగులో పగిలిపోయిన మిషన్ భగీరథ పైపులైన్‌ను చూపిస్తున్న మెస్రం రమేశ్

ఆదిలాబాద్‌లో ఎల్ఆర్ఎస్ మేళా

మాట్లాడుతున్న టీపీవో సుమలత

ఎదులాపురం, మార్చి 16 : ఆదిలాబాద్‌లోని టీచర్స్‌కాలనీలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, టీపీవో సుమలత ఆధ్వర్యంలో ఆదివారం ఎల్ఆర్ఎస్ మేళా నిర్వహించారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవడానికి దరఖాస్తు చేసుకున్నవారికి అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్‌ను ఈ నెల 31వ తేదీలోపు క్రమబద్ధీకరణ చేసుకున్న వారికి 25శాతం రాయితీ కల్పిస్తున్నట్లు కమిషనర్ సీవీఎన్ రాజు, టీపీవో సుమలత తెలిపారు. ఎలాంటి సందేహాలున్న మున్సిపల్ కార్యాలయంలో వార్డు అధికారులు అందుబాటులో ఉండి నివృత్తి చేస్తారని పేర్కొన్నారు.

రంజాన్ సరుకులు పంపిణీ

ఎదులాపురం, మార్చి 16 : రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని దారుల్ అన్సర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని కచ్‌కంటి రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో నిరుపేదలకు సరుకులు పంపిణీ చేశారు. రూ.1500 విలువ గల రేషన్ ప్యాకేజీలను 70 మంది పేదలకు అందజేశారు. ప్రతి ఒక్కరూ పేదలకు అండగా నిలవాలని సొసైటీ మాజీ అధ్యక్షుడు ఖాజీ నజీముద్దీన్ పేర్కొన్నారు.

సరుకులు పంపిణీ చేస్తున్న సభ్యులు

కార్యక్రమంలో సభ్యులు మహ్మద్ వసీం, మహ్మద్ రోషన్, ఆరీఫ్‌ఖాన్, జమీద్, అబ్దుల్ మోయిజ్, అజ్జు పాల్గొన్నారు.

రేపటి నుంచి కందుల కొనుగోళ్లు ముగింపు

బేల, మార్చి 16 : ఆదిలాబాద్ జిల్లా బేల వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో ఈ నెల 18వ తేదీ నుంచి కందుల కొనుగోళ్లు ముగిస్తున్నదని మార్కెట్ యార్డ్ అధికారులు, సొసైటీ సీఈవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల రైతులు తమ వద్ద మిగిలి ఉన్న కంది పంటను మార్కెట్‌కు తీసుకువచ్చి అమ్ముకోవాలని సూచించారు. ఈ విషయాన్ని మండల రైతులు గమనించి సహకరించాలని కోరారు.

దాహార్తి తీర్చిన వీడీసీ నాయకులు

ఇచ్చోడ, మార్చి 16: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో బుద్ధ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆదివారం బౌద్ధ సంఘ సభ్యులు ర్యాలీ తీశారు. మండుంటెండలో అంబేద్కర్ చౌరస్తా వద్ద వీడీసీ ఆధ్వర్యంలో బౌద్ధ సంఘ సభ్యులకు తాగునీరు అందించి సోదర భావాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో వీడీసీ ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేశ్, సలహా సభ్యులు ముక్కవారి శ్రీనివాస్, పిల్లి నరేశ్, కిరణ్, పాండురంగ, వీడీసీ ఉపాధ్యక్షుడు కడప జుల్లెజాకు, గౌరవాధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూర్, మార్చి 16: రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువత ఈ పథకం కింద దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. నిరుద్యోగ గిరిజన యువత నేటి నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం, డీడీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

లక్ష్మణచాంద, మార్చి 16: నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని కనకాపూర్ గ్రామంలో ఆదివారం టీమ్ విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఐజీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ విమలాకర్ రెడ్డి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. కనకాపూర్ మాజీ సర్పంచ్ రాజేందర్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం ఎన్నిక

కుంటాల, మార్చి 16 : నిర్మల్ జిల్లా కుంటా మండలంలోని అందకూర్ గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవాధ్యక్షుడిగా ఎం మహేశ్వర్ రావు, అధ్యక్షుడిగా సగ్గం గంగాధర్, క్యాషియర్‌గా బీ శంకర్, ప్రధాన కార్యదర్శిగా జీ గంగయ్య, కార్యవర్గ సభ్యులుగా కే భోజన్న, ఎం దేవీదాస్, లక్ష్మణ్, ముఖేశ్, అబ్దుల్, సృజన్ ఎన్నికయ్యారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్షలు

ఎదులాపురం, మార్చి 16: ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్ రెడ్డి పూటకు ఒక మాట మారుస్తున్నాడని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ అన్నారు. ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన రిలే దీక్షలు ఆదివారం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఆగస్టు 1వ తేదీన వచ్చిందన్నారు. ఏడు నెలలుగా ఎన్నో రకాలుగా మాటలు మారుస్తూ.. తన సీఎం సీటు కాపాడుకునేందుకు చూస్తున్నారని తెలిపారు. వర్గీకరణను అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తానని మాట తప్పి వేలాది ఉద్యోగాల ఫలితాలను ప్రకటించి మాదిగ నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి నమ్మక ద్రోహం చేశారని పేర్కొన్నారు. నిరసనలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇంద్ల ఎల్లన్న మాదిగ, సందూరి వినయ్ సాగర్ మాదిగ, ఆరెపల్లి గణేశ్ మాదిగ, రోడ్డ గంగన్న, ప్రహ్లాద్, గణేశ్, వినయ్, రాజు పాల్గొన్నారు.

ఎదులాపురం: నిరసనలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బోథ్: మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కూడల స్వామి

బోథ్, మార్చి 16: సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తూ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు శాస్త్రీయ బద్ధంగా చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కూడల స్వామి డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ బస్టాండ్ ఎదుట చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం ఐదో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో మండల నాయకులు నడికుంట సుభాష్ మాదిగ, స్వామి మాదిగ, ఎడ్ల దశరథ్ మాదిగ, బిక్క రమణయ్య, బీసీ సామాజిక వర్గ నేతలు కొండ కిష్టయ్య, గోలి పోశెట్టి, కామాజి శేఖర్, ఫాయిమ్ పాల్గొన్నారు.

కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్

అవగాహన కల్పిస్తున్న సబ్జెక్ట్ నిపుణులు

ఎదులాపురం, మార్చి 16: ఆదిలాబాద్‌లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 1992-93 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. ఆదివారం మహాలక్ష్మీవాడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. సబ్జెక్ట్ నిపుణులు పలు విషయాలను విద్యార్థులకు తెలిపారు. పదో తరగతి పరీక్షలో భయాందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, పూర్వ విద్యార్థి ఎన్రాల నగేశ్, పూర్వ విద్యార్థులు ఆవుల మహేందర్, జైపాల్‌రెడ్డి, కత్తురి కిరణ్ కుమార్, కన్నామి నగేశ్, ముసుగు మహేందర్ పాల్గొన్నారు.

రాష్ట్రీయ పర్ధాన్ ఉత్తాన్ సంఘటన్ కమిటీ ఎన్నిక



రాష్ట్రీయ పర్ధాన్ ఉత్తాన్ సంఘటన్ కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

జైనథ్, మార్చి 16: రాష్ట్రీయ పర్ధాన్ జన్ జాతి ఉత్తాన్ సంఘటన్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులను ఆదివారం ఆదిలాబాద్‌లో ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా దుర్వ నగేశ్, గౌరవాధ్యక్షుడిగా గేడం తులసీదాస్, ప్రధాన కార్యదర్శిగా కుర్సంగే యాదవ్‌రావ్, కోశాధికారిగా ఆత్రం వామన్, ఉపాధ్యక్షులుగా కోహచాడ్ నారాయణ, కుమ్ర వందన, గేడం గీత, సంయుక్త కార్యదర్శులుగా గేడం విఠల్, గేడం సుభాష్, రేణుకబాయి, ప్రచార కార్యదర్శులుగా సిడాం శత్రుఘన్, పెందూర్ రేఖ, సంయుక్త కార్యదర్శిగా నరహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో జాతీయ నాయకులు సిడాం రాంకిషన్, లక్ష్మణ్, గేడం వనిత, రాష్ట్ర ఇన్‌చార్జి కుమ్ర గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

వంజరి సంఘం కార్యవర్గం

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

బోథ్, మార్చి 16: ఆదిలాబాద్ జిల్లా బోథ్ పట్టణ వంజరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణ శాఖాధ్యక్షుడిగా కార్పె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కానుకంటి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా దొనగిరి రాజు, కోశాధికారిగా దొనగిరి చరణ్, నేమదా శేఖర్, కార్పె వినోద్, లండేరి నారాయణ, లండేరి రవి, కాలేరి సంతోష్‌ను ఎన్నుకున్నారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Khanapur Branch, Dist. Nirmal** agreed to accord Loan to **Chinnam Ravindhar S/o. Peddanna,** Age 52 Yrs, Occ:Business R/o. H.No.4-95, Rajura (V), Khanapur (M), Nirmal (Dist) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Plot No.5 comprised under Sy.No.166/2, total admeasuring 30'x58'=1740.00 Sq.fts equal to 193.33 Sq.yds or say 161.64 Sq.Mtrs situated at Thimmapur Village Khanapur Mandal, Nirmal District, within the limits of Gram Panchayat Thimmapur under the Jurisdiction of Regn. Sub Dist Khanapur and Dist. Regn Adilabad.

Boundary as: East: 20 Fts wide Road, **West:** Open Place of Abdul Kayum **North:** Plot No.8, **South:** Plot No.6

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

ప్రాణం తీసిన ప్రేమ భయం

జమ్మికుంట (హుజూరాబాద్), మార్చి 16: వారి ప్రేమను కుటుంబ సభ్యులు ఒప్పుకోరని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి శివారులోని రైల్వే ట్రాక్‌పై అనుమానాస్పదంగా పడి ఉన్న యువతీయువకుల మృతదేహాలకు సంబంధించిన వివరాలు ఆదివారం వెలుగులోకి వచ్చాయి. రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన మెనుగు రాహుల్(18) ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫెయిల్ కాగా, పని కోసం హైదరాబాద్‌కు వెళ్లాడు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం సోమారంపేట(ఎరుపచింతల) గ్రామానికి చెందిన గోలేటి శ్వేత(20 కరీంనగర్‌లోని ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్నది. వీరిద్దరికీ కరీంనగర్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో పరిచయం ఏర్పడగా, అది కాస్త ప్రేమగా మారింది. ఇటీవలి శివరాత్రి పండుగకు ఇంటికి వెళ్లిన శ్వేత తిరిగి కరీంనగర్ కళాశాలకు చేరుకుంది. నాలుగు రోజుల క్రితం రాహుల్ సప్లిమెంటరీ ఎగ్జామ్ రాసి ఇంటి వద్దే ఉన్నాడు. ఆదివారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాహుల్ అప్పటికే కరీంనగర్ నుంచి జమ్మికుంటకు వచ్చిన శ్వేత ఇద్దరూ కలుకుని, తమ ప్రేమ విషయం తెలిస్తే కుటుంబ సభ్యులు ఒప్పుకోరనే సున్నిత మనస్తత్వంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి శివారులో గల రైల్వే ట్రాక్‌పై ఆదివారం రాత్రి సుమారు 7:15 గంటలకు ఆత్మహత్యకు పాల్పడేందుకు సిద్ధపడ్డారు. గూడ్స్ డ్రైవర్ హారన్ మోగించిన ప్పటికీ లేవకుండా అలాగే పడుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సదరు డ్రైవర్ రైల్వే శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. తన కూతురు శివరాత్రికి ఇంటికి వచ్చి కాలేజీకి వెళ్లిందని, తమకు కూతురు ప్రేమకు సంబంధించిన విషయం కానీ, అబ్బాయి విషయం కానీ తెలియదని మృతురాలి తండ్రి రాజలింగం తెలిపారు. మృతుడి తండ్రి రాజు సైతం తనకు వివరాలు తెలియవని, తాను కూడా హైదరాబాద్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నానని తెలిపారు. ఇరు కుటుంబాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి పేర్కొన్నారు. ఈ ఘటన రెండు కుటుంబాల్లో విషాదం నింపింది.

రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు గాయాలు

సారంగాపూర్, మార్చి 17: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి గ్రామ శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..నర్సాపూర్(జీ) మండలం కుస్లీ గ్రామానికి చెందిన కర్రోల్ల భోజన్న, ఆయన భార్య పోసాని అడెల్లి పోచమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకుని తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తున్నారు. అయితే మరో గుర్తు తెలియని బైక్ ఎదురుగా వచ్చి ఢీ కొనడంతో భార్యభర్తలు భోజన్న-పోసానిలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో నిర్మల్ దవాఖానకు తరలించారు.

మొక్కజొన్న పంట దగ్ధం

లోకేశ్వరం, మార్చి 16 : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో రైతు మరిపెద్దోల్ల భోజన్నకు చెందిన ఎకరం మొక్కజొన్న పంట పూర్తిగా కాలిబూడిదైంది. దాదాపు రూ.80 వేల వరకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తనను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎక్కడో పెట్టిన మంట వల్ల ఈ ప్రమాదం జరిగినట్టు బాధితుడు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బాసర, మార్చి 16 : నిర్మల్ జిల్లా బాసర గోదావరి వద్ద ఆదివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ గణేశ్ తెలిపారు. వివరాల ప్రకారం.. మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గత ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడికి సుమారు 60 సంవత్సరాలు ఉంటాయని, ఎవరికైనా వివరాలు తెలిస్తే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

ఆశయాల కోసం జీవించాలి

భైంసా, మార్చి 16 : ఆశలు కాకుండా ఆశయాల కోసం జీవించాలని పలువురు అన్నారు. ఆదివారం కుభీర్ మండలంలోని సొన గ్రామానికి చెందిన దివంగత బాబురావు పటేల్ 3 ఎకరాల 25 గుంటల వ్యవసాయ భూమిని భైంసాలోని గల వివేకానంద ఆవాసానికి దానంగా ఇవ్వడంతో కృతజ్ఞత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణదాస్, వివేకానంద ఆవాస కమిటీ అధ్యక్షుడు శైలేశ్ మాశెట్టి, నారాయణ, శ్యామ్ మాందాని, డాక్టర్ రామకృష్ణ గౌడ్, మహిపాల్, లింగన్న, దామోదర్, అరుణ్ రాజ్, నవీన్, మాధవ్, సుష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఐదుగురు మృతి

ప్రమాదవశాత్తు గోదావరిలో పడి ..

సోన్, మార్చి 16 : నిర్మల్ జిల్లా సోన్‌కు చెందిన గుమ్ముల సాయన్న (48) గోదావరి నీటిలో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..సాయన్న ప్రతిరోజూ లాగే చేపలు పట్టుటకై వలను వేసి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం గోదావరి నదిలో వెతుకుతుండగా నీటి మడుగులో కాళ్లకు చేపల వల చుట్టుకొని చనిపోయి ఉన్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెరువులో పడి ..

దిలావర్‌పూర్, మార్చి 16 : నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన నడిపి పోశెట్టి (46) చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వల కాళ్లకు చిక్కుకొని చెరువులో మునిగిపోయి మృతి చెందినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నడిపి పోశెట్టి శనివారం సాయంత్రం గ్రామ సమీపంలోని కొత్త చెరువులో చేపలు పడుతుండగా వల కాళ్లకు చిక్కుకొని చెరువులోనే మునిగిపోయాడు. ఆదివారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గ్రామ సమీపంలోని చెరువులో తేలియాడుతున్న మృతదేహాన్ని బయటకు తీసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు.

మద్యం మత్తులో..

ఇచ్చోడ, మార్చి 16 : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని శివాజీ చౌక్ వద్ద పాన్‌షాప్, విద్యుత్ స్తంభం మధ్యలో మెడ ఇరుక్కుపోయి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి సయ్యద్ రఫీ(38) మద్యం మత్తులో పాన్ షాప్, విద్యుత్ స్తంభంలో మెడ ఇరుక్కుపోయి ఊపిరడక మృతి చెందాడు. మృతుని బామ్మర్ది ఆసిఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాలిక ఆత్మహత్య

భైంసా, మార్చి 16 : నిర్మల్ జిల్లా భైంసాలోని పులేనగర్‌కు చెందిన కోమల్ (13) అనే బాలిక ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలకు వెళ్లితే.. ఓ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కోమల్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా దవాఖానకు తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు.

రోడ్డు ప్రమాదంలో..

తానూర్, మార్చి 16 : నిర్మల్ జిల్లా కుభీర్‌కు చెందిన సగ్గం నరేశ్(36) రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. నరేశ్ అతని అత్తగారి ఊరు మహాలింగి నుంచి తానూర్ వచ్చే క్రమంలో తానూర్ సమీపంలో ట్రిడ్డి వద్ద అదుపుతప్పి హిప్నెల్లితండాకు చెందిన సతీశ్ ద్విచక్రవాహనానికి ఢీ కొని మృతి చెందాడు, సతీశ్ ద్విచక్రవాహనంపై వెనుకభాగంలో కూర్చోని ఉన్న అతని చెల్లెకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు నరేశ్‌కు భార్య సుప్రియ, ఒక కుమారుడు ఉన్నారు. తన చెల్లెకు తీవ్ర గాయాలైన పవార్ సతీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

తలమడుగు: కొత్తూరులో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తలమడుగు, మార్చి 16 : ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని కొత్తూరు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధులు రూ.3 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం బీఆర్ఎస్ నాయకులు భూమిపూజ చేశారు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కృషితో ఈ నిధులు మంజూరు అయ్యాయని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేశ్, నాయకులు మొట్టె కిరణ్, అబ్దుల్లా, అభి రాంరెడ్డి, రమాకాంత్, రవికాంత్, పల్లవి, సుదర్శన్ రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

భైంసాటౌన్, మార్చి 16: నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని కుంసర, కామోల్, మాటేగాం గ్రామాల్లో రూ.44 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ముథోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ భూమిపూజ చేసి పనులు ప్రారంభి ంచారు. కార్యక్రమంలో మండల భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భైంసా: సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్

పుస్తెమట్టెలు అందజేత

కడెం,మార్చి16 : నిర్మల్ జిల్లా కడెం మండలంలోని గండి గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్-దేవక్క కుమార్తె వివాహానికి ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉడుంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జొన్నల సావిత్రి రాజయ్య గుప్తా, మాజీ ఎంపీటీసీ జొన్నల చంద్రశేఖర్-దేవక్క కుమార్తె వివాహానికి హాజరై మట్టెలు, పుస్తెలు, చీర, గాజులను అందజేశారు. నూతన వధువరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శ్రీలతను పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు

కడెం,మార్చి16 : నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ తండా గ్రామానికి చెందిన అంగన్‌వాడీ మినీ టీచర్ శ్రీలతపై జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు అన్నారు.ఆదివారం దాడికి గురైన అంగన్‌వాడీ మినీ టీచర్ శ్రీలతను వారు పరామర్శించారు. దాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన గుగ్లావత్ సురేందర్, అతని తల్లిని, చెల్లెను పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బొమ్మెన సురేశ్, దుర్గం నూతన్ కుమార్, తిరుపతి, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బర్కం ప్రసాద, అంగన్‌వాడీ యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under instructions of my client Sri. Chikyala Venkataka Narsimha Rao S/o. Jayasimha Rao R/o. Nirmal Dist. Nirmal, I hereby issue the Notice to the Public as follows.

My client states that he has his original link document No. 1470/2015 Dated: 02-03-2015 of SRO Nirmal on 27-02-2025 while he was proceeding on his two wheller to State Bank of India Br. Shivajichowk Nirmal from his house, as such he has complained to the Police Station Nirmal Town. That Police Nirmal Town made efforts to trace out the missing document but not traced as such Inspector of Police Nirmal Town issued a certificate Dated: 03-03-2025 for the same in favour my client.

That, my client states that intending to avail loan from the Bank by creating Equitable Mortgage of the said property in favour of the bank by deposit of title deeds, he has derived title to the said property i.e., the Flat No. 405 bearing Municipal house No. 1-3-182/405 (PTIN No. 1100016481) on Third Floor of "SRI RESIDENCY" on plot Nos. 79, 80, 93 & 94 in Sy. No. 1143, (L.P. No. 63/1998) situated at Divyanagar Nirmal Dist. Nirmal through purchase by the Regd. Sale Deed No. 4985/2017 Dated: 22.09.2017 of SRO Nirmal, no person will get any right over the said property covered by the said link doument No. 1470/2015 Dated: 02.03.2015 of SR